# MASTER C.V.V.

B.R.T.R. Yoga Samacharam No. 3 - 09
Editor : P.S.R. Sarma
Associate Editors :
R. Krishna Murthy, J. Narayana Murthy

## CONTENTS

Editorial ..................................................................2
Pious Fraud and Spiritual Fraud ..........................7
యోగ స్కూలు, ఒంగోలు - మాస్టరుగారి గైడెన్సు ........ 27
సమావేశములు ............................................. 37
2009వ సం॥ సాధారణ సభ్యులు ......................... 42
ఆహ్వానము .................................................. 42
మాస్టరు సి.వి.వి. గారి నూతన యోగ
100వ ఆవిర్భావ దినోత్సవములు.......................... 45

**B.R.T.R. YOGA SAMACHARA KENDRAM**
5-63, R.M.S.Colony, **Tadepalli - 522 501.**
Phone : 08645 - 273740, Cell : 9849530824

## EDITORIAL

### శత సంవత్సరము

"భృక్తరహిత తారక రాజయోగ"మనే యోగాన్ని మాస్టరు సి.వి.వి.గారు 1910 మే 29వ తేదీన తమిళనాటగల కుంభకోణమను పట్టణంలో స్థాపించారు. 2009 సం॥ మే నెల 29వ తేదీకి 99 సంవత్సరములు పూర్తయి వందో సంవత్సరములో అడుగిడుతుంది ఆ యోగము. అదే శత సంవత్సరము. అప్పటినుండి శత సంవత్సర వేడుకలు మొదలవుతాయి.

భృక్తరహిత తారక రాజయోగానికి ఇది శత సంవత్సరము. ఈ యోగాన్ని సాధన చేయించిన ప్రదేశానికి యోగస్కూలు అని, సాధన చేస్తున్న సమూహానికి ఫ్రండ్స్ సొసైటి అని దివ్య పురుషులు పేరు పెట్టినట్లు మాస్టరుగారి డైరీలలో వ్రాసి వున్నది. దురదృష్ట వశాత్తు దివ్యపురుషులు నామకరణము చేసిన, ఆ యోగా స్కూలు ఫ్రండ్స్ సొసైటి" అనేదానికి 90 సంవత్సరములు పూర్తి కాకుండానే నూరేళ్ళు నిండిపోయినవి. ఆ పేరు ఇపుడు కనిపించకుండా మాయమైపోయింది. కనీసము కుంభకోణములో కాకపోయినా ఇతర పట్టణాలలో అనేకానేకములుగా వున్న ఈ యోగ కేంద్రాలలో కూడా ఎక్కడా లేదు ఆ పేరు.

ప్రపంచంలో ఎక్కడైనా మహాత్ములు నివసించిన ఇళ్ళు, వారు వాడిన సామాగ్రి, ముందుతరాల వారికి జ్ఞాపక చిహ్నాలుగా భద్రపరుస్తారు. కాని విజ్ఞులైన మన నాయకమన్యులు, వాటి రూపురేఖా విలాసాలను మార్చేశారు. మాస్టరుగారు వారి

ఇంటికెదురుగానున్న వారి తోట అనబడేదానిలో ఒక పెంకుడు గదిలో ఈ యోగసాధన చేయించారు, వారు అనుయాయుల చేత దానినే మాస్టరుగారు యోగాస్కూలు అని పిలిచారు. 1993 వరకు అది బాగానే ఉన్నది. దాని వాకిలి ముందు ఒక మామిడి చెట్టు ఉండేదట. దానిక్రింద ప్రార్థన సమయంలో మాస్టరుగారు కూర్చొని అనుయాయుల చేత సాధన చేయించేవారలు. మాస్టరు గారి స్థూల విసర్జనానంతరము, ఒక తుఫాను సందర్భముగా ఆ మామిడి చెట్టు పడిపోగా మరియొక మామిడి చెట్టును ఆ ప్రదేశములో పాతినట్లు చెప్పబడింది. 1970లో మేము కుంభకోణము వెళ్ళేనాటికి ఆ మామిడి చెట్టు కాయలు కాస్తున్నది. ప్రస్తుతము అక్కడ ఆ గది లేదు. ఆ మామిడిచెట్టూ లేదు. మాస్టరు గారి స్థూల దేహవిసర్జనానంతరము పంపకాలలో ఆ యోగా స్కూలు నిర్వహింపబడిన స్థలము వారి పెద్దకుమారుడికి రాగా అందులో ఒక అయ్యరుగారు హోటలు పెట్టుకున్నారట. అది 14 సంవత్సరాలు నడిచింది. 1936 ప్రాంతంలో మీడియం శ్రీ వేటూరు ప్రభాకరశాస్త్రి గారు వారి వియ్యంకుడు శ్రీ విస్సా అప్పారావు గారు(వారు కూడా మీడియమ్) మరికొందరితో కలసి రు.2000/- వసూలు చేసి ఆ స్థలమును యోగాస్కూలు కొరకు కొనమని శ్రీ ఎన్.ఆర్.బి. వెంకటాచలమనే మరియొక మీడియముకు ఇవ్వగా వారు దానిని తన స్వంత పేరు మీద కొన్నారట. ఆ స్థలములో వెంకటాచలముగారు (NRBV అంటారు) Yoga School Friends' Society అనే పేరుమీద యోగస్కూలును నడిపారు. దాదాపు 11 లేక 12 సంవత్సరాలు వారు దానిని నడిపారు. మాస్టరు సి.వి.వి.గారిలాగా ఆయన



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 2

మాస్టరు NRBV గా వ్యవహరించి స్కూలు నడిపారు. NRBV గారు నాడీకారులు. భుజందరు నాడి అనే గ్రంథము వారి వద్ద వుండేది. మాస్టరు సి.వి.వి.గారు ఎంటివి ఆజ్ఞలు, అనుజ్ఞలు, సూచనలు, సలహాలతో వారి భార్య వెంకమ్మ గారిని, కుమార్తె అమ్మణమ్మ గారిని ట్రాన్సు మీడియములుగా చేసికొని యోగ మార్గాన్ని నడిపారు. ఆ తరువాత NRBV గారు తన దగ్గరనున్న భుజందరు నాడీని అనుసరించి యోగాన్ని నడిపారు. కాకపోతే సి.వి.వి.గారు చేసిన కోర్సులనే వీరు కూడా అనుసరించారు. శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు శ్రీ NRBV గార్ల పుణ్యమా అని మాస్టరు గారు యోగాస్కూలు నిర్వహించిన ఆ స్థలమైనా మనకు దక్కింది. ఆ స్థలమును శ్రీ NRBV గారు తన స్వంతపేరు మీద కొన్న కారణంగా 1993 తరువాత NRBV గారి కుమారుడు శ్రీ NBV రామమూర్తి గారి మూలముగా ఆ యోగాస్కూలు కోర్టు పాలయింది. సమర్థులైన శ్రీ షణ్ముగం గారి శక్తి, సామర్థ్యములతో నేటికి యోగాస్కూలు స్వంత ఆస్తిగా నిలబడ గలిగింది. అది అట్లా వుంటే మాస్టరుగారు నడిపిన యోగమార్గం నడకలో కూడా మార్పులొస్తున్నాయి. నేను చెప్పింది చెప్పినట్లుగా చేస్తేనే మీరు డెవలప్ అవుతారని చెప్పారు. మాస్టరుగారు, ఒకరు డెవలప్ అయినా నేను నా పని చేసుకొని పోగలనని చెప్పారు. జరుగునది తెలిసే ఆ విధంగా చెప్పి వుండవచ్చు. ఈ యోగసాధనలో త్రిమూర్తుల ప్రసక్తి తీసుకురాకూడదని ఆజ్ఞాపించారు. కాని ఒక వర్గం వారు అభిషేకాలు, హోమాలతోనే ఈ యోగసాధన చేస్తున్నారు. తాము ఋషీశ్వరులమని తమ గురువు (సి.వి.వి.) పరబ్రహ్మ స్వరూపులనే తలంపుతో ఈ

యోగసాధన చేయవలెనని ఎం.టి.ఎ. సూచిస్తే మాస్టరు సి.వి.వి. పరబ్రహ్మ స్వరూపులని ఎట్లా నమ్మాలనే వర్గం యొకటి.

నేను చెప్పించి చెప్పినట్లు చేస్తేనే మీకు ఈ యోగమార్గంలో పురోగతి అని, పూర్ణ పురుష ఆవిర్భావానికి అవకాశముంటుందని మాస్టరు గారు చెప్తే, వంద సంవత్సరాల క్రితానికి ఇప్పటికి చాలా మార్పు వచ్చింది. ప్రపంచం అతి స్పీడుగా ముందుకు పోతున్నది. వంద సంవత్సరాల క్రితం చెప్పబడ్డ నిబంధనలను ఇంకా పాటించాలా అనే వర్గం ఇంకొకటి. ప్రత్యేక పరిస్థితులలో తప్ప సాధన అందరూ 45 నిముషములు కొనసాగించవలసినదేనని మాస్టరుగారు చెప్పారు. ఎంతమంది నేడు దానిని అనుసరిస్తున్నారు? ప్రాక్టీసు సమయంలో చొక్కా, కోటు, ఉత్తరీయం ఏదీ ధరించకూడదు అన్నారు. పగలు గాని రాత్రి గాని 11-3 గంటల మధ్య చేయరాదు అన్నారు. ఎంతమంది పాటిస్తున్నారు.

ప్రాక్టీసు సమయంలోగాని, నిద్రలోగాని తాను కన్పించి ఏవైనా సూచనలిచ్చినా, రహస్యాలు వెల్లడించినా వాటిని దివ్య సత్యాలుగా తీసుకొనకూడదు. వాటిని సత్యాలుగా భావించి ఇతరులకు చెప్పకూడదని, జరుగబోయే సంఘటనలు కనిపిస్తే, వాటిని నిజాలుగా నమ్మకూడదు, అనికూడా ఉంది. ఎం.టి.ఎ. సలహాలలో ఇంత చెప్పినా "మాకు మాస్టరు గారు చెప్తున్నారని, మాకు సూచనలిస్తున్నారని వాటిని మీరు కూడా నమ్మి పాటించాలని ఇతర సాధకులను వెంబడించే వర్గం కూడా తయారయింది. ఈ విధంగా ఎవరికి తోచిన విధంగా వారు ఈ యోగమార్గాన్ని మలుపులు తిప్పుతున్న పరిస్థితులలో అందరికీ



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 3

ఒక క్రమమైన దారి చూపుదామని కొందరు సహస్ర సాధక సమావేశాలని కొత్త బాణీని మొదలుపెట్టారు. మాస్టరుగారు ఏవిధంగా ఈ యోగసాధన చేయమన్నారో తెలియచేయడం వారి సంకల్పం. కాని దురదృష్టవశాత్తు అది కూడా ప్రక్కదారి పట్టింది. సమావేశాలు, నాయకుల స్వోత్కర్షలకు ఉపయోగ పడుతున్నాయేగాని, సాధకులకు మార్గదర్శకత్వంగా ఉపయోగ పడటం లేదు. అవి ప్రస్తుతము వార్షిక తిరునాళ్ళలాగా జరుగుతున్నాయి.

సాధక మిత్రుల సంఖ్య మాత్రం బాగానే పెరుగుతున్నది. సాధనే జరుగవలసిన విధంగా జరుగడము లేదని మా విశ్వాసం. కొన్ని టన్నుల బంగారం ఖనిజాన్ని శుద్ధి చేస్తే కొన్ని గ్రాముల బంగారం లభిస్తుందట. ఇంతమంది సాధకులలో ఒక్కడైనా స్వామివారు కోరిన విధంగా తయారు కాకపోరని మా నమ్మకం. ఒక్కరు తాను కోరుకున్న విధంగా తయారయినా వారి పని పూర్తవుతుందన్న నమ్మకం ఈ విధంగా ఫలిస్తుందేమో? జరుగ బోయేది తెలిసికొనే మాస్టరు ఆ విధంగా అన్నారేమో? ఏ ఒక్కరైనా డెవలప్ కావాలనే, మాస్టరు గారి సాహిత్యాన్ని భద్రపరిచాం, ప్రచురిస్తున్నాం, అందరికీ అందుబాటులోకి తెస్తున్నాం. జరుగవలసిన దానిని మాస్టరుగారే జరుపుతారని ఆశిస్తున్నాం. ఈ శతసంవత్సరములోనైనా జరుగవలసిన దానికి బీజాలు పడి, పూర్ణ పురుషుడి ఆవిర్భావానికి అవకాశం ఏర్పడుతుందని ఆశిద్దాం. వంద సంవత్సరాలు కూడా నిండని ఈ యోగమార్గం ఇప్పుడే ఇన్ని మలుపులు తిరిగితే, రీచింగ్ సమయానికి ఇంకా ఎన్ని మలుపులు తిప్పుతారో మన నాయకులు.

# PIOUS FRAUD AND SPIRITUAL FRAUD

Pious fraud అనే పదము చూడగానే ఇదేమిటి ఈ పదము ఇట్లాగున్నది అని, ఇట్లాగూడా ఉంటుందా అని అనిపిస్తుంది. పవిత్రత ఆధారముగా జరుగు మోసము, దైవ సంబంధముగా జరుగు మోసము మొదలగు విషయముల గురించి సాధకులు అవగాహన ఉంచుకొని జాగ్రత్త వహించవలసి ఉన్నది.

సొంత అనుభవములను ఆధారముగా చేసుకొని, ఆ అనుభవములకు విపరీతార్ధములను జోడించి పవిత్ర గ్రంధములలోని విషయములను, వాటి లక్ష్యములను, లక్ష్య మార్గములను పెడత్రోవ పట్టించుటను Pious frad అంటారు.

మనకు వేదములు ప్రమాణములు. వేద విషయ అనుసరణ పెడత్రోవ పట్టినప్పుడల్లా వాటి ప్రమాణీకతను సుస్థిరపరచుటకు భగవంతుడు అవతరించి పరిస్థితులను చక్కదిద్దుట జరుగుచున్నదని హిందువుల విశ్వాశము. ప్రస్తుతము జరుగుచున్న విశ్వ ప్రణాళిక ప్రకారము జరుగు క్రమ వికాశమునకు వేదములు ఎట్లు పవిత్ర గ్రంధములో అదే విధముగా నూతన ప్రణాళిక అయిన new direct line working కు మాష్టర్ C.V.V. గారు, M.T.A. గారి సహాయముతో గ్రంధస్థ పరచిన Master's Courses, Master's Adjustments, Master's Regulations, Master's Notes, Master's discourses మొదలుగా గల సాహిత్య సంపద మన యోగ సాధకులకు పవిత్ర గ్రంధములు.

ఈ పవిత్ర గ్రంధములలోని సాహిత్య సంపద నుండి ఒక్క



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 4

పదమును కలుపుట కానీ, తీసివేయుట కానీ చేయు సాహసమును మనము చేయరాదు, అట్టి ప్రయత్నమునకు అవకాశమును ఇవ్వరాదు. ఈ గ్రందములలోని పదములు నూతన ప్రయోగ వివిధ భాషా సమ్మిళితములు, విశేషార్ధ జనితములు. వాటి అంతర్ అర్ధములు సాధకునికి జిజ్ఞాస ధ్యానముల సమ్మేళనమువలన మాత్రమే అనుభూతికి వచ్చును. ప్రతి సాధకుని అనుభూతిని ఇదే సత్యమని రూఢిపరచ వీలు లేదు. అది వారి ఉన్నతిని బట్టి ఆరోహణ క్రమములో, ఒకే అనుభూతి పలు విధములుగా క్రమాభివృద్ధి జరిగి అవగత మగును. అనుభూతి కానీ, అనుభూతి అవగాహన కానీ, ఎవరిది వారికే సొంతము. అంతియేకాని అనుభూతి అవగాహనలను బట్టి పవిత్ర గ్రంధస్థ విషయములను మార్చుట pious fraud క్రిందికి వచ్చును. పవిత్ర గ్రంధములను pious fraud నుండి రక్షణ చేయు అవసరము ఏంతైనా ఉన్నది.

మాష్టరుగారి సాహిత్యము వెలువడి 100 సంవత్సరములు కాకముందే ఆ సాహిత్యము మీద, inner voise అని auto writing అని, Vission Viewing అని వివిధ రూపములలో pious fraud దాడి జరుగుచున్నది. సాధకులు, మాష్టరుగారు అందించిన Original సాహిత్యమును అప్రదిష్టపాలు చేయు మరి ఏ ఇతర అనుకరణలను ప్రోత్సహించకుండా స్వయముగా మూలగ్రంధ అవగాహనకు మాత్రము ప్రయత్నము చేయవల యును. ఇది true (నిజమైన) సాధకుని లక్షణమై ఉండును. Pious fraud

దాడిని అనుమాన ప్రమాణముగా స్వంత అనుభూతికి వస్తుందేమో అని వేచి చూడవలయును. Pious fraud ఎవరి వల్ల జరుగుచున్నదో ఆ విషయము వారికి కూడా అర్థము కాదు. వారిలో ఆ విషయము ఎవరి ప్రమేయము వల్ల జరుగుచున్నదో వారికి, అంతు పట్టదు. వారి వలన ఈ విధమైన ప్రక్రియ జరుగుచున్నట్లుగా కూడా వారి అవగాహనలో ఉండదు. వారిలో గల ప్రమేయము యొక్క తృప్తి కొరకు మాత్రమే ఆ విధముగా జరుగును. ఈ pious fraud జరుగుటకు సాధకులలోని మూఢ నమ్మకములు, భక్తి, విశ్వాస ములను ఆధారములుగా చేసుకొని వ్యాప్తి పొందునట్లుగా చేసి Personal image ని పెంపొందించు కొనుటకు జరుగు ప్రయత్నముగా భావించవలయును.

Pious fraud దాడి పవిత్ర గ్రంథముల మీద, Spiritual fraud సాధకుల సాధన మీద జరుగుచునే ఉండును. ఈ విధమయిన pious fraud జరుగు వివిధ విధములు ఈ క్రింది విధముగా ఉండుటను గమనించగలరు.

1. పవిత్ర గ్రంథములలోని విశేష జ్ఞానము, నిఘూఢ సత్యముగా దాగి ఉన్నదానిని అనుభవజ్ఞులు

1. కావాలని చేయుట

2. తెలియక చేయుట

3. స్వేచ్ఛానువాదము చేయుటలో పొరపాట్లు

4. అధిక స్పష్టత కొరకు విపులీకరించుట యందు జరుగు పొరపాట్లు



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 5

5. సంపూర్ణ భాషా జ్ఞానము లేకపోవుట వలన జరుగు పొరపాట్లు

6. స్వకీయ నమ్మకములను పవిత్ర గ్రందార్ధముల యందు చొప్పించుట

7. Printing errors వలన

ముఖ్యముగా మనయోగ గ్రంథములలోని భాష నానా భాష సమ్మ్యుక్తము నూతన పద ప్రయోగ జనితము అగుట వలన పై విధములలో చెప్పిన తప్పిదములు జరుగుటకు ఎక్కువ అవకాశము కలదు. అదియునూ కాక మనయోగ విధానము ఇప్పటి వరకు గల మరి ఏ ఇతర విధాన విశ్వాశ అనుసరణలకు అతీతమైనదిగా చెప్పబడినను, మనలో జీర్ణించుకొని ఉన్న విశ్వాశముల బలహీనతల వైపు గల సాధారణ ఒరుగుబాటు తనము మూల గ్రంథ విషయములను తప్పుదోవ పట్టించుట సర్వసామాన్యము. ఇది దృష్టిలో ఉంచుకొని సాధకులు గమనించ వలయును.

పైన పేర్కొన్న విధానముల వలన జరిగిన తప్పిదములు కాల క్రమమున ప్రాభవమును సముపార్జించుకొని సత్య ప్రమాణములుగా రూపాంతరము జరుగును. ఈ తప్పిదమునకు వర్తమాన సాధకులు బాధ్యత వహించవలసి ఉంటుంది. ఇలాంటి వాటిని దృష్టిలో ఉంచుకొనియే M.T.A.గారు వారు చూపిన నూతన యోగ విషయములను ఆధారము చేసుకొని నూతన సిద్ధాంతములను ప్రవేశ పెట్టుటగాని, కలగాపులగముగా వీటిని

వాడుకొనుటగానీ చేసిన వారు మతి స్తిమితము లేని వారు అగుదురని ఆంక్ష పెట్టినారు.

అద్భుత శక్తులను ఆదారముగా చూపి, pious fraud ను సత్య ప్రమాణముగా భ్రమింప చేయు ప్రయత్నములు ఎప్పటి నుండియో జరుగుచునే ఉన్నవి. దానికి లోనుకాని పవిత్ర గ్రంధములు లేవని చెప్పవచ్చును. (అందువలననే మహర్షులు వేదములకు వారి అభిప్రాయములను ఉపనిషత్తులుగా వ్రాసిరి కానీ వేదములను మార్చు ప్రయత్నము చేయలేదు.) అట్టి పరిస్థితులకు నూతన యోగ మూల సాహిత్యము మినహా ఇంపు కాదని చెప్పుటకు కావలసిన సంఘటనలు జరుగుచునే ఉన్నవి. సాధకులు పరిశీలన చేసి వ్యవహరించవలసియున్నది.

వీటన్నింటికి మూల కారణములు రెండు విధములు.

1. ప్రాభవము సంపాదించవలెననెడి మానవ సహజ బలహీనత.

2. ప్రాభవము సంపాదించిన వారి నుండి, వారిని అనుసరించి ఐహిక లాభములు పొందగోరు వారి బలహీనత. ప్రమేయాధీన ప్రలోభముల నుండి రక్షణ పొందవలెనన్న పరమాత్మ ప్రమేయ ప్రభావమును పొందుటయే మార్గము. పరమాత్మ ప్రమేయ ప్రభావమును పొందవలెనన్న సాధకునికి పరమాత్మకు గల అంతరము లేకుండా పోవలెను. మనకు పరమాత్మకు గల అంతరములయిన లోకంబులు, లోకేశులు, లోకస్తులు, అలోకము, ఇవి అన్నియు లేకుండా పోవలయును. దీనికి సాధనయే మార్గము.



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 6

అత్యున్నతమైన, అడ్డగించుటకు వీలులేని, ఆటంకపరచ శక్యము కాని, విరామము లేని, ఎడతెగని, నిరంతర గమనిగా ఉండిన పరమాత్మ ప్రమేయము సర్వవిధపూర్ణ రక్షణామయము. అలాంటి ప్రమేయమునకు తను అధీనుడను అనే ఉద్ధేశ్యముతో పరిగమనిగా సాధకులు తమలోని ప్రమేయములను, ప్రలోభ ములను గమనించుచూ సాధన సాగించవలయును.

సాధకుని ప్రలోభపరచు ప్రమేయములను కొన్నింటిని ఉదాహరణ ఆధార విశ్లేషణ ద్వారా అవగాహన చేయు ప్రయత్నములో కొన్ని విషయములు...

నిత్యము, సత్యము, అనంతము అయి ఏకాత్మగా ఉన్న పరమాత్మ యొక్క మొదటి breathing అయిన బ్రిక్తమునకు మూలాధారము అయిన ద్వైత భావ cold and fire principle పనిచేయుచున్న కేంద్ర బిందువు మాంగీ రూట్. మాంగీ రూట్ అనగా వివిధ స్వభావ స్థితుల సంకలన కేంద్ర బిందువు. ఈ మాంగీ రూట్ ప్రమాణము కన్న అధిక ప్రమాణ స్థితులతో కూడిన ప్రతి స్వభావము యొక్క highest లెవెల్ పరమాత్మ ఆవరణలో ఉన్నది. ప్రతి స్వభావము యొక్క pure merry rupam మన లక్ష్యస్థితి. దీనినే బ్రహ్మస్థితి అంటారు. బ్రహ్మము పరబ్రహ్మంలో లీన మగుట మన లక్ష్యము కాదు. ఇలాంటి బ్రహ్మములు అనేకము పరమాత్మ ఆవరణలో ఉన్నవి. ఈ విషయమునే masters Adjustment course, Jan 12th 1917 working లో "Limited plural unlimited fundamental" అని ఉన్నది. మన

యోగము ప్రకారం లయీకరణ లక్ష్యము కాదు. శంకర భగవద్పాదులు చాటిన అద్వైత సిద్ధాంతము మాంగీ రూట్ అయిన సంకలనీకరణ బిందు స్థితి వరకు ఉన్నత పరచుటకు మాత్రము సరిపడును. మాంగీ రూట్ తన highest లెవెల్ నుండి లోయస్ట్ లెవెల్ వరకు తన సంకలన స్థితిని విడువక రూపనిర్మాణము చేసుకొనుచూ రూప స్థితిని ఉన్నతీకరించుకొనుచున్నది. ఈ మాంగీ రూట్ నుండి వెలువడిన సంకలనీకరణ ఆత్మ స్వభావము inner lotus లోపల గల man form యొక్క ఆవరణకు ఒక అశాశ్వత అసత్య ఆవరణగా ఉన్నది. దీని అసత్యత్వమునకు కారణము అయిన ద్వైత భావ fire and cooled ల మిశ్రమ స్తితిని తొలగించుకొన వలసిన స్తితి దానిలోనే భృక్తముగా నున్న భృక్త అను breathing లో కలదు. ఇది పరమాత్మ యొక్క మూడు ప్రొలాంగ్స్ లో మొదటి ప్రొలాంగ్. పరమాత్మ యొక్క మూడు ప్రొలాంగులు inner lotus లో గల man form నందు ఉన్నవి. ఇవి పరమాత్మ యొక్క మూడు శాశ్వలకు ప్రతి శ్వాశలుగా man form లోఉన్నవి. కానీ ఈ మూడు శ్వాశలు విశ్వ పరిణామములో పనిచేయుట లేదు. మన యోగము man form లోగల ఈ మూడు ప్రొలాంగ్ లను ఉత్తేజ పరచి పని చేయునట్లుగా చేయును. man form లో గల ఈ మూడు బ్రీతింగులు మాంగీ రూట్‌కి పైన ఉన్న లెవెల్స్ నుండి పనిచేయును. మాంగీ రూట్ వలన వచ్చు సంకలనీకరణ స్థితులు మన యోగ సాధకుల సాధనకు ప్రతి బంధకములే కానీ ప్రయోజన కారులు కావు.



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 7

మనకు పైకి పవిత్రముగా కనబడు స్పిరుచువల్ మోసములు చాలావరకు సంకలనీకరణ విషయములై ఉండును. విశ్వకారణములయిన "world bet",కానీ "me bet" కానీ ఒక సంకలనీకరణ మొదలు నుండి బయలుదేరి సృష్టి యందు పరిణామమును పొందుచున్నవి. అట్టి మొదలుగా గల బిందు స్థితిని mongee root అని దాని పరిణామ క్రమ ఉన్నత స్థితుల మార్గమును mongee route అని అంటారు. mongee route లో గల Space లోని ప్రతి బిందుస్థితి ఆ లెవెల్ లోని mongee root గా ఆ బిందు స్థితి యొక్క సంకలన లక్షణ రూపముగా అస్థిత్వమును పొందును. అట్టి రూపము పరిణామ క్రమములో ఉన్నత ప్రమాణ సంకలనీ కరణ స్థితిని పొందును. ఈ విశ్వ పరిణామ క్రమములో సంకలనీకరణ (unification) పరిణామమే కానీ independenced individualised development కు వీలులేదు. పరమాత్మ ప్రమేయముతో ఆయనలో గల మూడు బ్రీదింగులు మనలోని individualised man form ద్వారా పనిచేసిన individualised independenced identity మాన్ ఫార్మ్ ఏర్పడుతుంది. అలాంటి man forms ను తయారు చేయుటకు మన ఈ నూతన యోగము వచ్చినది.

పిరియాడిసిటీ తో కూడిన రూప స్థితి యొక్క మార్గము అంతా mongee root ఆధార జనితమే. ఈ విశ్వ ప్రణాళిక సరాసరి పరమాత్మ ప్రమేయమును ఆమోదించదు. అందువలననే మాష్టరుగారు earth moulding and cosmic moulding

ముందుగా జరుగ వలెనని సంకల్పించిరి. సంకలనీకరణ బిందు స్థితికి పైన గల లెవెల్స్ లోని ప్రాణ శక్తిని అట్టడుగు స్థితి వరకు చేర్చి independenced and individualised liberation process ను ప్రవేశ పెట్టిరి. ఈ క్రింది ఉదాహరణలను గమనించి individualisation కు ప్రతి బంధకము అయిన pious fraud కానీ Spiritual fraud కానీ జరుగు సందర్భములను గమనించ వలసి ఉన్నది.

1. సమారాధన – సంకలనీకరణ

సమారాధన కార్యక్రమము చాల పవిత్ర కార్యక్రమము. విశ్వ పరిణామ ప్రణాళిక ప్రకారం ఇది ఖచ్చితముగా పవిత్ర కార్యక్రమమే. కానీ నూతన యోగ సాధకులకు ఇలాంటి కార్యక్రమములు వారి Spiritual development ను గండి కొట్టినట్లు అగును. ఇందులో గల Spiritual fraud ను గమనించుదము.

ఇలాంటి కార్యక్రమములో సాధారణముగా తలా ఒక చేయి వేసి ఆర్థికముగా, శారీరకముగా, Spiritual గా సహకరించి ఫలమును సమానముగా పంచుకొనుట జరుగును. అది ఎట్లనగా ఒక పెద్ద పాత్రలో ప్రతివాడూ తనకు చేతనయినన్ని పాలు పోసి మరల ఆ పాత్రనుండి తన వంతు తను గ్రహించుట లాంటిది. అనగా పాలు పోయినప్పుడు కొందరు నీళ్ళ పాలు, కొందరు చిక్కటి పాలు, కొందరు క్రొవ్వు శాతము ఎక్కువ పాలు, కొందరు తేనె కలిపినవి, కొందరు వారి వారి భక్తి శ్రద్ధలను,



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 8

స్వార్థ చింతనలను కలిపినవి పోయుట వలన పెద్ద పాత్ర నుండి తీసుకొను పాలు కలగాపులగపు సంకలనీకరణ చెంది సమతుల్య పరచిన ఫలమును గ్రహించుట జరుగును. ఇది విశ్వ ప్రణాళికకు దోహద కారియే. ఏందువలన ననగా విశ్వ ప్రణాళికలో ఏదో ఒక పిరియడ్ లో ఏదో ఒక బిందు స్థితిలో సంకలనీకరణ జరుగవలసిన ప్రక్రియ ఇలాంటి కార్యక్రమముల ద్వారా విస్తృత పరచుట జరిగినది. ఇది ఆ ప్రణాళికకు దోహద కారియే. కానీ మన యోగ సాధకులకు కాదు.

మనము చూచుచున్న ప్రతి దైవీయ కార్యక్రమము కూడా బాగా ఆలోచించిన unification సంకలనీకరణ లేక లయీకరణను మాత్రమే ప్రోత్సహించినట్లుగా కనబడును. పాత ప్రణాళిక ప్రకారము అది మంచి పద్ధతియే. మానవుని నిత్య జీవితములో సమతుల్యీకరణను ప్రవేశపెట్టు పద్ధతులు అవి.

2. Spiritual development కొరకు సామూహిక సమావేశ ప్రయత్నము చివరగా తీర్థ ప్రసాద వినియోగము సంకలనీకరణమే. ప్రతి సంకలనీకరణ ప్రయత్నము విశ్వ కళ్యాణము కొరకే. విశ్వ కళ్యాణ ప్రయత్నము ఎన్నో కల్పముల నుండి జరుగినను ఒరిగినది అత్యల్పము. జరిగినది అశాశ్వత మానవ నిర్మాణము మాత్రమే. కానీ శాశ్వత మానవ బీజ స్థితిని చేరనీయని లయీకరణ పద్ధతియే అడ్డుగా నిలిచినది. కావున లయీకరణ process ద్వారా జరుగు spiritual fraud ప్రతి సాధకునికి అవగాహన అయి ఉండవలయును. అందువలననే

లయీకరణ ప్రాసెస్‌లో గల దైవీయ స్థితులను కానీ, వారి పద్ధతులకు కానీ, దూరముగా ఉండవలెనని మన సాధకులకు మాష్టరు గారు చెప్పి ఉండిరి. విశ్వ ప్రణాళికలో గల స్థూల ప్రయత్న విధానములు ప్రయాసలుగనే మిగిలినవి. ఒక్కడు డెవలప్ అయిన మిగిలిన వారిని డెవెలప్ చేయుట చాలా శులభము అని అన్నారు. మరి ఈ సంకలనీకరణ పరిణామక్రమమున జీవించుచూ ఎప్పటికి ఆ ఒక్కడు తయారగును? అందువలననే మాష్టరుగారు తన నూతన విధాన ప్రణాళికను పూర్తి చేసినను మానవుని ఉద్ధరణతో సమాంతరముగా భూమి యొక్క పరిణామ క్రమవికాశము వేగవంతము కావలయునని Earth moulding priciples ను ప్రవేశపెట్టిరి.

Earth fit up కానిది permenent man form భూమి మీద నిలబడుట సాధ్యపడదని చెప్పిరి. కాబట్టి సాధకుడు తన పురోగతి ప్రయత్నముతో పాటు ఎర్తు ఫిట్నెస్ గురించి కూడా ఆలోచించి ప్రయత్నము చేయాలి. చేతనయినంతవరకు Spiritual fraud అయిన సంకలనీకరణకు దూరముగా ఉండాలి.

ఒక ప్రేతాత్మ సాధకుని అవహించి లేక ఆవరణలో ఉండి ప్రేతతత్వమును పోగొట్టుకొని జన్మ పరంపరకు వెళ్ళుచున్న సంఘటనలు గమనించుచునే ఉన్నాము. ఇది సంకలనీకరణ మోసము కాదా? సాధకులు గమనించి తమకు తాము రక్షణ కల్పించు కొలనవలయును.



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals ౯

3. ఒక సిద్ధాంతి గారు తన దగ్గరికి వచ్చిన కర్మ బంధ బాధితునికి సలహాగా "నీవు ఒక విభూతి దిమ్మను శివాలయానికి దానము ఇవ్వు. శివాలయమునకు వచ్చినవారు ఆ విభూదిని వ్రాసుకొని పోతారు. ఆ దిమ్మ తరిగినకొద్దీ నీ కష్టములు తరుగుతవి" అని సలహా ఇచ్చారు. శివాలయమునకు వచ్చిన వారు శివుని విభూది వ్రాసుకుంటే మంచిదని పూసుకుంటారు. కానీ వారికి తెలియకుండానే దానిని దానము ఇచ్చిన వారి కర్మను పూసుకొని భరించుట జరుగుచున్నది. ఇది చాపకింద నీరులా కర్మప్రవాహ సంకలనీకరణ కాదా. ఇది అతి తెలివి ప్రదర్శకుల spiritual fraud కాక మరేమిటి.

4. వ్రతములు – నోములు మొదలగునవి భక్తి ప్రదర్శకుల దంబాచార ప్రక్రియలో జరుగు కర్మ destribution కాక మరేమిటి.

5. ఉండమ్మ బొట్టు పెడతా – సంకలనీకరణ కాక మరేమిటి.

6. కర్మ బంధ విముక్తికో, పాప పరిహారార్ధమునకో నవగ్రహ మంత్ర జపము చేసి ఆ తీర్ధమును ఈశ్వరుని మీద పోయుట సంకలనీకరణమే. ఆ ఈశ్వరుడు మాంగీ రూట్‌లోని ఒక సంకలన బిందు స్థితియే కదా ఇది pious fraud కాక మరేమిటి. ఈ విధానమున అత్యున్నత స్థితిని చేరి విశ్వ కర్మ బంధ విముక్తి కొరకు పరమాత్మ చే నియమింపబడిన పరిపాలకులను ప్రలోభపెట్టి సంకలనీకరణ ద్వారా విశోన్నతి ప్రక్రియకు అడ్డుపడుట కాక మరేమిటి. విశ్వోన్నతి కొరకే గదా శ్రీకృష్ణుడు కర్మ ఫల త్యాగము చేయమన్నది. మానవ మేధస్సు పెరిగినకొలది

spiritual fraud పెరిగినది. ఎవరికి వారు స్వప్రయత్నముతో తమ కర్మబంధనము నుండి విడిపోవు ప్రయత్నము చేయాలి కానీ తన కర్మను తనకంటే డెవలప్ అయిన వారు భరించాలి అనుకొనుటయో లేక తన కంటే తక్కువ వారి మీద రుద్ది తొలగించుకోవాలి అనుకొనుట spiritual fraud కాక మరేమిటి.

ఒక మనిషి చనిపోయినప్పుడు జరుపు కర్మ కాండ సమయమున "ప్రేతాత్మ" కర్మ చేయువాని మీద అక్కడ ఏర్పాటు చేసిన శిల మీద, కర్మ కాండ చేయించు పురోహితుని మీద అవహించి ఉంటుంది అంటారు. ప్రేతాత్మ తాప ఉపశమనము కొరకు జరుపు కార్యక్రమము అయిన తరువాత కర్మ చేయించు ప్రతిరోజు ఆ పురోహితుడు తనను అవహించిన ప్రేతాత్మ వలన కలిగిన మలినములు తొలగించుకొనుటకు గాయిత్రీ మంత్రమును ప్రత్యేకముగా చేసుకొనును. ఆ వాహన వలన జరిగిన మలినమును తొలగించుకొనుట అను ప్రక్రియను బట్టి చూడగా ఒకరు ఇంకొకరి కర్మను భరించుట, మంత్ర జపముతో ప్రక్షాళన చేసుకొనుట అనునవి ఉన్నవని తెలియు చున్నది. అదే విధముగా ట్రీట్మెంట్ ప్రక్రియ జరుగునప్పుడు కూడా పేషంత్ యొక్క impressions ఆపరేటర్ మీద కనబడుట దానికి ఉపశమనముగా "cleans" ప్రాక్టీస్ చేసుకొనుట అనునవి మనయొగ పద్ధతి యందు కూడా కలదు. నియమ బద్ధముగా un attached గా కార్యక్రమమును నడిపినప్పటికి "cleans" ప్రాక్టీస్ చేసుకోవాలి.



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 10

8. మా ఫిజికల్ గైడ్ అయిన KJM గారు నరసరావు పేటలో ఉండేవారు. అదే పట్టణములో ఒక మన యోగ సాధకురాలు ట్రీట్మెంట్ ద్వారా రోగులకు స్వస్థత చేకూర్చుచూ ఉండేది. ఆమె ఒక రోజు JKM గారి ఇంటికి ప్రాక్టీస్‌కు వచ్చెదనని ఆయన అనుమతి తీసుకొన్నది. ఆ రోజు ఆమె ప్రేయరు గదిలోనికి వెళ్ళుటకు కొద్దిగా ముందుఉ వచ్చి ఆయన కూర్చునే స్థానములో కూర్చొని ఆయనను "కృష్ణా" అని సంభోదన చేసినది. అదేమిటి ఈ విధముగా నన్ను సంభోదించుటకు కారణమేమిటి అని ఆలోచించుచూ general practice లో నిమగ్నమయిరి. వారు కండ్లు తెరుచు లోపల ఆమె ప్రాక్టీస్‌కు కూర్చొనలేక పడిపోయి ఆ తరువాత లేచిపోయినది. ఆమెలో పనిచేయుచున్న elimental తను పిడుగురాళ్ళ పంతులుగారి నని నమ్మించ ప్రయత్నము చేసినది. దాని వలన సాధక వర్గమున ప్రాభవమును పొందవలెననే ప్రయత్నము. ఇది ఎలిమెంటల్ యొక్క spiritual fraud. ఆయన యొక్క నిరంతర నిరాటంక పరమాత్మ ప్రమేయాధీనతయే ఆయనను elimental ఆవాహన విముక్తి జరిగినది. పై విధముగా జరుగ కుండిన పైన చెప్పిన సాధకురాలి ద్వారా ఆమెలో పనిచేయుచున్న ప్రమేయమునకు సాధారణ బలహీనతకు లోనయిన వారి ద్వారా పాదాభివందనలు, గౌరవ మర్యాదలతో పాటు, మోసము చేయగలిగిన తృప్తి, ఆనంద, ఖ్యాతులతో పాటు ధనార్జన కూడా దక్కెడివి.

9. స్పిరిట్యువల్ డెవలప్ మెంట్ అనుకుంటూ ఇతరుల మనస్సుల మీద వారి సంకల్ప ప్రభావములను చూపు ప్రయత్నము సంకలనీకరణమే. ఇది spiritual fraud కాక మరేమిటి. దీనివలన ప్రవేశించినవాడు ప్రవేశించబడిన వాడు ఇద్దరు సంకలనీకరణ ప్రభావమునకు లోనగుదురు. ప్రవేశించిన వాడు ఉన్నతమైన స్థితికి ఎదిగినను ఈ ప్రక్రియ మనస్సు ద్వార జరుగును కావున ఆ మనస్సు ఆత్మ యొక్క electic వాహకముల వలన ప్రయాణించును కావున, electric కు స్థాయీ బేధము లేక క్రింది నుంచి పైకి పైనుంచి క్రిందకు ప్రయాణించుట వలన ఇద్దరు సంకలనీకరణ ప్రభావ ప్రమాదమునకు లోనగుదురు. సాధకులు ఇలాంటి పనులు మానుకొనవలయును. ప్రతి సాధకుడు సూక్ష్మముగా ఆలోచించిన తనలో కలిగిన ఆలోచనలు తనవో లేక ఇతరుల ప్రమేయము వలన వచ్చినవో తెలుసుకొన వచ్చును. తన వలన వచ్చిన సంకల్పము తనలో నుండి తన ద్వారా సునాయాసముగా వెలువడును. ఇతరుల ప్రమేయము వలన వచ్చిన ఆలోచన కొంత రాపిడిని అనుభవించి వెలువడును.

10. సాధకునకు కోరికలతో కూడిన దీక్షలు, దానములు, వ్రతములు, మొక్కులు, మొదలగునవి పనికి రావు. మన జాతక చక్రముతో చేయవలసిన పనిని యధాతథముగా నిర్వర్తించ వలయును. అట్లు చేయలేని సాధకుడు ద్వంద్వాతీత యోగి లక్షణముతో విశ్వకల్యాణమునకు ఎట్లు పాటు పడగలడు.



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 11

స్పిరిట్యువల్ డెవలప్ మెంట్ కావాలని కోరుకునే వారు ఇతరుల అవసరములకు ప్రతిఫలాపేక్షలేని సంబంధ రహిత (unattached) సహాయము అందించాలి కానీ దానము చేయకూడదు.

గాంధార తనయులు వారి లక్ష్యము కొరకు తమలోని ఒక్కరిని బ్రతికించు కొనినట్లుగా మన యోగ లక్ష్యసిద్ధికి సహకరించ వలయునన్న ఏ ఒక్కరు ఉన్నత స్థితికి చేరినను మార్గము సుగమమగును గాన తోటి సాధకులను సంకలనీకరణ బారిన పడనీయకుండుట మంచిది.

11. మనము group practice లో పాల్గొన్నప్పుడు ఏమి జరుగుతుందో పరిశీలిద్దాము. ఒకరు practice name బయటకు ఉచ్చరిస్తారు. మిగిలిన వారు దానిని లోపల ఉచ్చరిస్తారు. ఆ తరువాత ఆ నామముపైన ఆ నామము వలన మనలో జరుగు వర్కింగును గమనిస్తారు. మొదట బయటకు ఉచ్చరించే వారు వారి నుండి ఉచ్చరించు శబ్దములు, పరమాత్మ నుండి, వారి దయతో, వారి వర్కింగును, సంపూర్ణముగా తగిన రక్షణ కవచముతో అందరకు పంచిపెట్టబడ వలయును అనే సంకల్పమును ముందుగా చెప్పుకొని నామములను బయటకు ఉచ్చరించెదరు. ప్రతి సాధకుడు స్థూల ప్రజ్ఞను సూక్ష్మస్థితుల వరకు తన ప్రజ్ఞను తను ఎదుగ గలిగిన ఉన్నతదశ (elivated horizontal level) వరకు చేర్చి సాధనలో చేయవలసిన పని ఏమిటంటే మన యొక్క elivated horizontal level ను higher

and higher లెవెల్స్‌కు తీసుకొని పోవుట. ఎదిగిన horizontal లెవెల్ ను enshield చేసుకొనుట. అనగా దుర్భేధ్యము చేసుకొనుట. మనము ఈ విషయమును ఈ విధముగా అర్థము చేసుకొనవచ్చును. ప్రతి జీవస్థితి తను ఎదిగినంత వరకు తన బీజతత్వమునకు (Reproductiveness) ముందుగా ఒక రక్షణ కవచమును తయారు చేసుకొని ఆ కవచములో తన బీజతత్వమును సురక్షిత పరచుకొనును. అనగా ప్రతి విత్తనము ముందుగా తనకు రక్షణను ఇచ్చు shell ను ఏర్పరచుకొని అందులో తన అస్తిత్వమును స్థిరపరచుకొనును. పరిణామ క్రమములో ఉన్న వివిధ విత్తనములను మనము పరిశీలించిన ఈ enshielding process ఏ విధముగా పరిణతి చెందినదో తెలియును. దాని కవచమును తొలగించిన దాని బీజ తత్వమును అది కోల్పోవును. అదే విధముగా మన సహజ బీజ తత్వము పరిపుష్టము కావలెనన్న దానికి కవచముగానున్న elivated horizantal level మనలోని సహజ బీజ తత్వముతో ప్యూర్‌గా ఉండాలి. అనగా దానిలో మరి ఏ ఇతర స్థితి ఉండకూడదు. అదియే మనము సాధనలో చేయు కార్యక్రమము. గ్రూప్ ప్రాక్టీసులో మనము రిసీవు చేసుకొనునది. మనలోని పరమాత్మ ప్రమేయముతో మన హయ్యర్ లెవెల్‌లోని బీజతత్వము, అనగా ఆత్మ తత్వము. ఇదియే అసలయిన తీర్థము. దీనిని మనము గ్రహించు ప్రయత్నము చేయాలి. ఇది మన యొక్క indeviduality ని ఉన్నత పరచును. అంతియే కానీ స్థూల



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 12

తీర్థప్రసాదములు సంకలనీకరణను ప్రోత్సహించునవియే.

తీర్థ ప్రసాదములు సంకలనీకరణను ప్రోత్సహించును అని అనుకొనినాము గద, మరి గుడికి వచ్చిన ప్రతి భక్తుడు కొబ్బరి కాయ కొట్టి, వాటిలో పూజారి ఒక చిప్ప చొప్పున అట్టే పెట్టుకొని వాటిని అమ్ముకొని ఆ సొమ్మును అరగించు వాని పరిస్థితి ఏమిటి ఆలోచించండి. సొంత ప్రక్షాళన చేసుకొనని పూజారికి స్పిరిట్యువల్ డెవలప్‌మెంట్ (elivation of spiritual horizontal levels) ఉండదని చెప్పవచ్చును. క్రతువులు, నోములు, యాగములు మతపరమైన ఇతర విశ్వాశములు అన్నీ కూడ ఫలాపేక్ష చుట్టురా తిరుగునవియే. ఆ ఫలము ఒక వ్యక్తిది కానీ, ఒక కూటమిది కానీ, అగును కానీ విశ్వ కళ్యాణమునది అగుట లేదు. ఫలాపేక్ష లేని విశ్వ కళ్యాణ ప్రయత్నము చేయవలయును. అశాశ్విత విశ్వములోని వ్యక్తికి, సమిష్టికి మూలము tube form అయి ఉన్నది. ఈ ట్యూబ్ ఫారం లోని gaseous విభాగములోని సంకలన మిశ్రమము అందువలన ఏర్పడిన వేడిమి మనకు మనము చూచు విశ్వమునకు మూలకారణములు. ఈ ట్యూబ్ ఒకథర్మామీటరులాగా వుంటుంది. దానిలో క్రింది భాగములో పాదరసము అడుగున ఉండి పైభాగమున దాని తాలూకు ఆవిరి ఉండి వేడి ఎక్కిన కొద్దీ పాదరసముపైకి పెరిగినట్లుగా ఈ విశ్వములోని మహా పర నిర్వాణ లెవెల్ నుండి స్థూలము వరకు గల దేహములన్నియూ వేడిమి వలన ఏర్పడు దేహములే. మన జీవతత్వ వేడిమికి మెంటల్ లెవల్ వరకే ఎదిగినది. ప్రతి లెవెల్‌లో

హారిజాంటల్ లీకేజిని పూడ్చుకొనుచూ పోయిన వేడిమి యొక్క రూప నిర్మాణ ప్రస్తావన ముగియును. మన లక్ష్యము వేడిని అనుసరించుకొని వచ్చు దేహ నిర్మాణము కాదు. కావున మనయోగ లక్ష్య సిద్ధి కొరకు లీకీని ప్రోత్సహించ కూడదు.

మాస్ ఫార్మ్ యొక్క బీజ తత్త్వము ఇన్నర్ లోటస్ లోపల ఉన్నది. ఇన్నర్ లోటస్ లోని బీజతత్వ ఆటోబయో గ్రాఫిక్ స్థితి ప్రస్తుతము half cup గనే ఉన్నది. అది full cup formation పొంది human form level కు ఎదగాలి. అనగా మనము మన జీవ ట్యూబ్‌లోని సంకలన గ్యాస్‌ను బయటికి నెట్టి దాని లోపల శాశ్వత అస్తిత్వము గల పరమాత్మ తత్వముతో నింపాలి. అప్పుడు parmanent human form కు తగిన (hermetically sealed ) కవచ కుండలినీ ఏర్పడును. అది అప్పుడు ఒక masteroid అగును.

పై విషయములకు మార్గము మన మనస్సు మాత్రమే. దానిని ప్రతి విషయము నందు unattached గా ఉంచుతూ యోగమును చేయవలయును. అప్పుడు సంకలనీకరణ ద్వార చొప్పించబడిన ప్రతి కార్యఫలము మనకు అంటదు. ఈ విధముగా అంటని తనముతో జీవితమును గడపుటకు మన మనస్సు మన స్వాధీనములో ఉండాలి. ఇది కుదరని పక్షాన మోక్ష గామి అయిన సాధకుడు సంకలనీకరణకు దూరముగా ఉండాలి. ప్రతి క్షణము మన మనస్సు మన స్వాధీనములో ఉండుట ఆచరణ సాధ్యము కాదు కాబట్టి రెండు పనులను మనము ఆచరణలో పెట్టిన మన మోక్షమార్గము సుగమమగును.



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 13

Pious fraud చేయరాదు. అనగా పవిత్ర సాధనా కార్యక్రమములో తప్పుదోవ పట్టించు సలహాలను ఇచ్చుట, తనకు కలిగిన అనుభవమును సరి అయినదిగా గుర్తించి దానిని అనుసరించ వలసినదని ప్రలోభపెట్టుట చేసిన, దానివలన కలిగిన నష్టమునకు ఆ సలహాదారుడే బాధ్యుడగును. అందువలన ప్రతీ సాధకుడు pious insolvement గా ఉండాలి. అనగా పవిత్ర సంకల్పముతోటి unbindedగా తన పవిత్ర యాత్రలో తన betterment కొరకు ఒక pious pilligrimage గా ఉండాలి.

మన pilligrimage లో కావలసిన సలహా సహకారములు అందించ వలసినదిగా, మనలోని individual ను సరి అయిన ఉత్తరువులు అందించాలనీ, అక్రమ విధానములను తొలగించి పురోగతిని ప్రసాదించాలి అనే సంకల్పముతో ఈ క్రింది రెండు temporary Adjustments ను చేసుకొనుచు ఉండాలి.

1. To auto messenger individual inner principles source

2. To inner solutions inorder rectification direct individual progress

3. Adopt to the knowledge of the independenced roared

నాలోని స్వతంత్ర స్థితి అందించు పరిజ్ఞానమును అనుసరించు స్థితిని ప్రసాదించ వలసినది అని పరమాత్మ మీద మనస్సును అనుసంధాన పరచిపైన చెప్పిన మూడవ నామమును చేసుకొనుచూ ఉండాలి.

Religious humbug - మతపర విశ్వాశ, దగా మోసములకు religious tric activity కి దైవీయ భ్రాంతులకు, pious fraudకు, third eye activity కి దూరంగా ఉంటూ, un conscious కు sub- consciousకు, conscious కు గల తేడాలను గమనించుచూ సాధన సాగించాలి.

మనము conscious గా ప్రతి లెవెల్ నుండి క్రింది లెవెల్ మీద ఉంచు దృష్టిని (third eye activity) మూసివేస్తేనే గాని అనగా బాహ్య విషయ అనురక్తిని ఆపిననే గాని మన inword journey మొదలు కాదు. third eye యొక్క బాహ్య దృష్టి emotional activity గా భావించాలి. ఎమోషనల్ వేడిమి వలన పాలు పొంగును కానీ పెరగవు. పొంగిన పాలు పోయి తరుగును, అది వృద్ధి మార్గము కాదు.

కావున పై విషయములను సాధకులు గుర్తుంచుకొని వారి పిరిగ్రిమేజ్ లక్ష్యము మన యోగ లక్ష్యము అవాలి.

- J. Narayana Murthy

యోగస్కూలు ఒంగోలు, థియరి నోట్స్

## 'మాష్టర్‌గారి గైడెన్స్'

25-12-32- మాష్టరగారి గైడెన్స్ లేకపోతే మన పరిస్థితి ఎంత విషమంగా ఉండేదో! మనమెప్పుడునూ, మనకంటే తక్కువ స్థాయిలో నున్నవారి పరిస్థితులలో, ఆర్థికంగా బలహీనులైన వారితో, పోల్చుకొని 'మనమెంత అదృష్టవంతులము' అనే భావనతో తృప్తిగా జీవించాలి. 26.12.32- నా విషయం



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 14

తీసికొనండి. ఆకాశంలో విహరించే స్థితికాదు. (భోగభాగ్యాలతో విలసిల్లు పరిస్థితులు కాదు.) అత్యున్నత స్థితిలో లేను. అలాగని మునిగిపోయే స్థితి కాదు. ఏదో ఒక రకంగా నెట్టుకొస్తున్నాను. మన యోగ సాధకుల పరిస్థితి ఇంచుమించు ఇలాగే ఉంటుంది.

యోగాన్ని గురించి తెలిసికొనటం తెలియచేయటం మంచిదే. కాని ఆపని సక్రమంగా వివేకంగా చేయాలి. 1932 జనవరి 1వ తేది నుండి నేను మిమ్ములను ఎలా డెవలప్ చేస్తున్నానో గమనించారు కదా!

సూచన : మీ శరీరానికి పైపైన (దూమెరుగ్గా) కొబ్బరి నూనె వ్రాయండి. ప్రార్ధనకు కూర్చొని, తదనంతరము స్నానం చేయండి. స్నానానంతరము, నీ శరీరములో ఏ భాగంలో రెక్టిఫికేషన్ జరగాలో అక్కడ కనబడి కనబడనట్లు విభూతి వ్రాయండి.

సాధనా క్రమంలో, సాధకులకు, అనేక విధాలుగా వర్కింగ్ జరుగుతుంటుంది. అది వారి పూర్వజన్మ సంస్కారాన్ని పట్టి ఉంటుంది. వెనుకటి జన్మలో రాజయోగము పూర్తిచేసిన వారికి ఇప్పుడు, ప్రశాంతమైన వర్కింగ్, శరీరావయవ చలనములు కలుగును. అనగా అప్పుడు రాజయోగము ఎంతవరకు సాధించబడిందో, అచ్చట నుండి ఇప్పుడు వర్కింగు జరుగును.

ప్రాక్టీస్ చేసేటప్పుడు నిద్రపోవట మనేది జరుగదు. అలా అనిపించినా, అది వర్కింగ్. అది నిద్ర గనుక అయితే, నరముల పటుత్వము, టెన్షన్ వలన వెన్నెము కనిటారుగా ఉండటం, మెడపై తలనిలచి యుండటం జరుగవు.

ప్రార్థనా సమయములో పూర్ణమైన నిశ్చలత ఉంటే మంచిది. ఆలోచనలు మానసిక తరంగముల వలననే కలుగును. నిశ్చలత్వములో ఆలోచనలు రావు.

బైబిల్‌లో 'మన్నా' అని ఒక పదము వాడబడింది. దాని అర్థము "అమృతము" ఈ 'యాంబ్రోస్' అనే పదము మన ప్రార్థనలలో తరచు వస్తుంటుంది.

ఆర్యసమాజము వారి కార్యకలాపములు బాహ్యమైన సంస్కారములకే పరిమితమైనవి. అందువలన అది ప్రజాదరణ పొందలేదు. రమణ మహర్షి, జ్ఞానయోగము, రాధాస్వామి సత్సంగ్ వారి ధ్యానయోగము – ఈ రెండు మన యోగము ప్రారంభమైన తరువాత వచ్చినవే. వీనిలో మన యోగవిధానములో వలెనే సాధకులు సాధనలో 'వైబ్రేషన్స్' పొందుతారు. ధియసాఫికల్ సొసైటీ (దివ్య జ్ఞాన సమాజము) వారి సిద్ధాంతము (ధియరీ)లో చాల ఉత్కృష్టమైన విషయములున్నవి. కాని సాదనలో వైబ్రేషన్స్ అనుభూతి ఉండదు.

8.5.33 :- 1913లో బ్రహ్మాండమైన 'ఫ్లో' వచ్చింది. కుంభకోణములో మాష్టర్‌గారు మీడియములకు ఈ 'ఫ్లో'ను అందరు గ్రహించాలని, అలాంటి 'ఫ్లో' తిరిగి చాల కాలానికి కాని రాదని, ఈ అవకాశాన్ని అందరు తప్పక వినియోగించుకోవాలని, తెలియచేసిరి. అదే 'ఫ్లో' తిరిగి 20 సంవత్సరముల తరువాత ఇప్పుడు వస్తున్నది. అందరు దీని ప్రయోజనాన్ని పొందండి.



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 15

గాంధిగారు స్వతంత్ర గ్రామాన్ని కొనసాగిస్తూ 1933 మే, 1వ తేదిన ఉపవాస దీక్ష ప్రారంభించాలని అనుకొనిరి. కాని ఎందువలననో, దానిని 8వ తేదీకి మార్చినారు. 21 రోజులు ఉపవాస దీక్ష వహించి, మే 29వ తేదీన, దీక్షను ముగించిరి. 1910, మే 29వ తేదీన మన యోగము ప్రారంభమయింది. 1933, మే 29 నాటికి 23 సంవత్సరములు పూర్తి యగును. 23 అంటే రెండు టెన్‌గ్రేడ్లు (2పది గ్రేడ్లు) పూర్తిఐ, మూడవ గ్రేడ్‌లో మూడు సంవత్సరములు పూర్తి అవుతుంది. బహుశా 3వటెన్త్‌గ్రేడ్ పూర్తి ఐన తరువాత అనగా 1910+30= 1940, తరువాత చెప్పుకోదగ్గ మార్పు, మన యోగ డెవలప్‌మెంట్‌లోను, గాంధిగారి అహింసా సమరములోను తప్పక అనుకూలమైన మార్పు రాగలదు. వారికి తెలియపోయినా, మన యోగ ప్రభావము వారిపై ఇది కొనసాగుతుంది. యోగము ప్రారంభమైన రోజుననే గాంధిగారు ఉపవాస దీక్ష ముగించటము చిత్రమైన సంఘటన. యోగ సిద్ధాంతము ప్రకారము మనకు వచ్చే రోగాలన్నీ బ్రీదింగ్స్ వలన కలుగుచున్నవి. గ్రహములు వదిలే శ్వాసను (బ్రీదవుట్) మనము శ్వాసించటం (బ్రీదిన్) చేస్తున్నాము. శిశువు జన్మించినపుడు కూడ జరిగే విధానమిదే. మన యోగము ద్వారా, గ్రహములు వదలిన దానిని, మనము శ్వాసించు పద్ధతిని, తొలగించుకోవాలి. అన్ని బ్రీదింగ్స్ యొక్క ప్రభావమును మనము తొలగించుకుంటే, మనము సర్వస్వతంత్రులము కాగలము. అప్పుడే మోక్షప్రాప్తి.

గాంధిగారు ఉపవాస దీక్ష ప్రారంభించకముందు, తాను ఉపవాస కాలములో, భగవంతుని ఆదేశము పొందగలనని, విశ్వసిస్తున్నట్లు తెలియచేశారు. అదేమిటో, ఆయనకు తెలియదు. గాంధిగారికి, మన యోగానికి గల సంబంధమును గురించి అనేక విషయములున్నవి. వానిని గురించి మరొకసారి తెలియచేస్తాను. గాంధిగారిని గురించి సరియైన అవగాహన కలిగియున్నది మనమే. మాష్టర్‌గారి టైములో ఒక విచిత్రం జరిగింది. మీడియములలో ఒకర బీదవారు. మరొకరు శ్రీమంతులు. ప్రాక్టీస్‌కుముందు శ్రీమంతుడు గ్రహించిన ఆహారమును రెండవ వానికి బదిలీ చేయటం జరిగింది. ఉపవాస దీక్షలో గాంధిగారు మామూలుగా ఏ ఆహారము తీసికొనేవారు కాదు. నాకు కావలసినది భౌతిక ఆహారము కాదు. ఆత్మశక్తిని పెంపొందించే దివ్య ఆహారము కావాలి, అని వారు చెప్పటం జరిగింది. అలాంటి ఆధ్యాత్మిక శక్తిని (ఆత్మశక్తిని) ఆయనకు ఇవ్వకలిగేది మనమే. మనమే ఆ పని చేయవలసియున్నది. ఇదే మనకు ఆయనకు గల సంబంధము

ఒలిడియర్ – 3 'డిప్' 'డిప్' అనేది ఒక ప్రిన్సిపుల్ అలాగే నిల్, నన్, నాట్ అనేవి లెవెల్స్ ట్రూత్ లెవెల్స్‌కు పైన ఉన్నవి. ఈ మూడు, మూడు గ్రేడ్స్. వీనిలో 'నిల్'అనేది మిక్కిలి క్రింద స్థాయిది. ఇది నిర్గుణము సగుణము – మధ్యగల గ్రేడ్స్

ఇతరులను యోగములో చేరమని చర్చల ద్వారా నచ్చచెప్పటం కూడదు. ఇలాంటి చర్చలు ఉపన్యాసములు నీలోని శక్తిని (ఎనర్జీ) హరించి వేయును.



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 16

ఒకసారి సాధకులందరూ కాఫీ తీసికొన్న తరువాత చివరగా ఒంగోలు మాస్టర్‌గారు తీసికొనటం జరిగింది. అప్పుడు వారిలా అన్నారు "యోగసాధన అనేది ఒక రైలుబండి లాంటిది. నేను మీకు రక్షణగా (గార్డుగా) చివరపెట్టెలోనే ఉంటాను. అనగా నా పని గార్డు చేసే పని. మీ అందరకు రక్షణగా నేనున్నాను. మీ అందరు ముందు పెట్టెలలో ప్రయాణం చేసేవారు. మీ యోగ డెవలప్‌మెంటులో రక్షణభారం వహించేది నేనే.

షట్చ్రక్రములు : యోగసాధన వలన, సాధకులలోని షట్చ్రక్రముల నిర్మాణము, ఆకారము, వాటి విధులు మారవలసి యున్నవి. మన యోగము వీనిని పూర్తిగా మార్చి, నూతనముగా పునర్నిర్మాణము చేయవలసియున్నది.

11.5.33 – సాధన విషయంలో మనము గమనించవలసిన విషయ మొకటున్నది. భౌతిక శరీరంలో వైబ్రేషన్స్ తెలుస్తుంటుంది. అదే సమయంలో, మన యాస్ట్రల్ బాడిలో చలించు వైబ్రేషన్స్ (Moving Vibrations), మెంటల్‌లో, భయము, ఆందోళన మొదలగు ఉద్రేకములతో కూడిన వైబ్రేషన్స్ కలుగును. కళ్లు మూసుకొని ప్రార్థన (ప్రాక్టీస్) చేయు సమయములోను, కళు& తెరచి చేయునపుడు వర్కింగ్‌లో ఏమైనా తేడా ఉంటుందా? ఒక్క విషయములో తప్ప ఈ రెంటిలో తేడా ఏమిలేనట్టే. కాని కళ్లు మూసికొని ప్రాక్టీస్ చేస్తే బాహ్య దృష్టి ఉండదు కనుక, మనలో జరుగుచున్న వర్కింగ్, పూర్తిగా మన పరిశీలన (observation) లో ఉంటుంది.

ప్రతి విషయానికి ఇది ఎట్లా జరుగుతుంది. ఆ అవకాశము లేదే అని మధనపడవద్దు. ఒక్కొక్క స్టేజిలో చిత్రమైన విషయములు జరుగవచ్చు. ఉదా॥ శరీరములో ఒకే సమయంలో ఒక భాగం వేడిగా ఉండటం, మరొక భాగం చల్లగా ఉండటం. ఇంతేకాదు నేను కొంతమంది సాధకులకు, స్త్రీ, పురుష జననాంగములు రెండు కలిగియున్నట్లు వర్కింగ్ చూపించాను.

12.5.33 : వేద పండితులు, శ్రోత్రియులు ఐన వారు, వేదము పఠించునపుడు, వారి ముఖంలో తేజస్సు తాండవిస్తుంటుంది.

'మకర ధ్వజము' అనేది ఒక ఆయుర్వేద దివ్య ఔషధము. దీనిలో మెర్క్యురి శక్తి ఇమిడియున్నది. ఒకప్పుడు క్రైస్తవ మతము బాగా వ్యాప్తి చెందే రోజులలో, రోమన్ కాలెండర్ ఐరోపా ఖండములో అమలులో ఉండేది. వారి నూతన సంవత్సరము మార్చి నెలలో ప్రారంభమయ్యేది. అప్పుడు రోమను భాషలో సెప్టెంబర్ అనగా ఏడవ నెల అని అర్థము. ఇదే విధంగా అక్టోబరు, నవంబరు నెలలు, 8వ, 9వ నెలలు. డిశంబర్ పదవ నెల. క్రీస్తు డిశంబరు నెలలో జన్మించటం వల్ల, నూతన సంవత్సర గణన, జనవరితో ప్రారంభమయింది. ఐనా వెనుకటి పేర్లు మార్చలేదు. అందుచే డిశంబరు నెలను 12వ నెలగా ప్రపంచమంతా గుర్తిస్తున్నది. ఈ మార్పు జరగనపుడు, నెలలు, వారములు, రోజులు అన్ని దేశములలోను, ఒకే విధంగా వుండేవి. ఈ మార్పును 'గ్రిగరి' అనే మతాధికారి ప్రవేశ



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 17

పెట్టినందున ప్రస్తుతం మనమనుసరిస్తున్న కాలెండర్, గ్రిగేరియన్ కాలెండరు – రోమను పద్ధతి కాదు.

యోగము గొప్పది. ఆనందము గొప్పదే. ఈ రెంటిని కలిపితే యోగానందము. మన యోగము సిద్ధించినపుడు మనము అనుభవించేది ఇదే.

ఏసుక్రీస్తు మహానుభావుడే. ఐతేనేమి ఆయన జీవించి యున్నపుడు, ఎక్కువమంది ఆయనను, ఆయన బోధనలను తిరస్కరించారు. అపహాస్యము చేశారు. అనేక విధములుగా బాధపెట్టారు. వైద్యుడా! ముందు నీ సంగతి, నీ రక్షణ చూచుకో. నీ రక్షణ నీవు చూచుకోలేని వాడివి, మమ్ములనేమి రక్షించగలవు, అని ఎగతాళి చేశారు. కృష్ణ భగవానుడు కౌరవ సభలో తన విశ్వ రూపమును ప్రదర్శించాడు. ఆయన మహత్తును, ఎందరు గ్రహించకలిగారు? శకుని మొదలగువారు అదంతా గారడీ అని కొట్టిపారేశారు. రామకృష్ణ పరమహంస భగవదవతారము. వారి జీవిత చరమ దశలో గొంతుకు 'కాన్సర్' వచ్చింది. అప్పుడు, ఆయన భగవదవతారమని నమ్మినవారు, "ఈయన ఒక మహానుభావుడా? ఇతరుల రోగములను నివారించకల శక్తి కలవాడా? మరి ఇప్పుడు తన రోగమును నయము చేసికొనలేదేమి? అని విమర్శించారు. నమ్మకము లేనివారు ఇలాగే ఉంటారు అంటారు.

వకీలు : ఇతడు ప్రార్థన చేసేటప్పుడు శరీరము బిగుసుకొని పోయినట్లుంటుంది. సాధకుల వర్కింగు అందరికి ఒకేలా

ఉండదు. వేరువేరుగా ఉంటుంది. తన శరీరము ట్రీట్‌మెంటు ఇవ్వడానికి మిక్కిలి అనువైనది. అయితే ఇతడు తన స్వార్థము, సంకుచిత మనస్తత్వము వీడాలి. మిగతా సాధకులకు కలిగే అనుభూతులు, తనకు ఎందుకు రావటము లేదు, అని ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటాడు. ఇవి కనుక అతడు మానుకుంటే, అప్పుడు మన యోగము ఎంత గొప్పదో అతనికి అర్థమవుతుంది. సాధకులు తమకు కలిగే అనుభూతులను, ఆలోచనలను డైరీలో వ్రాసికొనాలి. ఇది మంచి పద్ధతి. హయ్యర్ ప్లేన్స్‌లో వర్కింగ్ జరిగినపుడు కలిగిన అనుభూతి, జ్ఞానము, తాను భౌతికమునకు వచ్చినపుడు సాధకుడు, గుర్తుంచుకొనలేడు. ఎందుకంటే, హయ్యర్ ప్లేనులలో జరిగే విషయములను స్థూల శరీరానికి అందించే ఏర్పాటు మన ఈ ప్రస్తుత శరీరములో లేదు. ఒక యోగి సమాధి స్థితిలో పొందిన జ్ఞానము అనుభూతి, సామాన్య స్థితికి వచ్చినపుడు, ఏమాత్రము జ్ఞాపకానికి రావు. అయితే ఒక విత్తును నాటటం జరిగిందనుకోవాలి. అది క్రమక్రమంగా ఎదుగుతుంటుంది. ఒకానొక సమయంలో, ఆ ఉన్నత జ్ఞానము భౌతిక చైతన్యానికి అందుబాటులోనికి వస్తుంది.

ట్రీట్‌మెంటు : ఈ విధానములో, సాధకుడు ఆధ్యాత్మిక శక్తి, ప్రసారము ద్వారా ఇతరుల బాధా నివారణ చేయటానికి, మాస్టర్ గారికి ఒక పనిముట్టుగా మారుతాడు. ఇక్కడ ట్రీట్‌మెంటు ఇచ్చే వక్తి సర్వ స్వతంత్రుడు కాడు. జరుగవలసినదంతా, ఇతని ప్రమేయము లేకుండగనే జరుగుతుంది. జరిగే విధానము అతనికి



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 18

తెలిసి జరుగుతుంటుంది కనుక కొంతవరకు అతనికి స్వాతంత్ర్య మున్నది. ట్రీట్‌మెంటు విధానములో ట్రీట్‌మెంటు ఇచ్చు సాధకుడు ఒకవైపు మాస్టర్‌గారిని మరొకవైపు, రోగ పీడితుడిని కలుపు రాగితీగ లాంటివాడు. ఈ పద్ధతిలో మానవ సేవా దృక్పథము, నిస్వార్థము – చాలా ముఖ్యము. నేను చేస్తున్నాను, నా వలన ఇతనికి రోగము నయమగుచున్నది అనే అహంకారము కర్తృత్వ భావము ఏమాత్రము ఉండరాదు. అప్పుడే ట్రీట్‌మెంట్ సఫలమవుతుంది.

మనము ఒక మహత్తర యోగము సాధన చేస్తున్నందుకు, మాస్టర్‌గారి మీడియములైనందుకు గర్వపడాలి. అయితే ఈ గర్వము (అహంకారము) అనేది పెడత్రోవ పట్టరాదు. అనగా ఇతరుల మనస్సును కష్టపెట్టుట, నేను గొప్ప వాడినని అహంకరించుట తగదు.

సి. రాజగోపాలాచారి గొప్ప మేధావి. గాంధీ గారి ముఖ్య అనుయాయులలో ఒకరు. కాని మానవునిలోని అంతరాత్మ అనే దైవశక్తి వానిని గైడ్ చేస్తుంటుంది, అనే విషయమును నమ్మే వాడు కాదు. అందుచేతనే గాంధీగారు ఉపవాసము చేస్తానని, తద్వారా, తనలోని దోషములు తొలగిపోవునని, ఆ దీక్షలో తనకు దైవసందేశము అందుతుందని, సంకల్పించినపుడు, రాజగోపాలాచారి, అందులకంగీకరించకపోగా, ఆ సంకల్పము నుండి వారిని దూరము చేయాలని పూనుకున్నాడు.

(సశేషము)

# సమావేశములు

## ఒంగోలు

ది. 11-3-209 తేది (బుధవారం) ఒంగోలు మాస్టరు గారయిన గురుదేవులు శ్రీ మైనంపాటి నరసింహం పంతులుగారి 70వ మహాపరనిర్వాణ ప్రార్థనా సమావేశములు ఒంగోలు పట్టణం నందలి ఎం.ఎన్.గారి పూర్వాశ్రమ ప్రాంగణములో 1996 నుండి ప్రతి సంవత్సరం మార్చి 11వ తేదిన జరుపు సమావేశముల క్రమంలో 14వ వార్షిక సమావేశములు అత్యంత ఆనందానుభూతులతో జరిగినవి. ఉదయం 6 గం॥ జనరల్ ప్రేయరుతో ప్రారంభమై 9 గంటలకు ప్రపంచ శాంతి హోమము, 11 గం॥ ప్రవచనములు, 12 గం॥ మెరిడియన్ ప్రేయర్‌తో ఉదయ కార్యక్రమాలు పూర్తి అయినవి. తిరిగి సా॥ 4 గం॥ నుండి 6 గం॥ వరకు గుంటూరు యోగమిత్రుల శ్రీ శేషారావు గారిచే మాస్టరు యోగ సంకీర్తనలు గానము చేయుట జరిగినది. సా॥ 6-00 జనరల్ ప్రేయరు అనంతరం సా॥ 7 గం॥ల శ్రీ పురుషోత్తం గారు విజయవాడ మరియు శ్రీ మల్లిక్ గారు ఎర్రబాలెం వారిచే యోగ విషయములు మాస్టరు సి.వి.వి. యోగక్షేత్రము, వరంగల్లు నిర్వాహకులు శ్రీ దామరాజు హన్మంతరావు గారి ఆధ్వర్యములో జరిగినవి. ఈ సమావేశములకు, స్థానిక యోగమిత్రులు మరియు హైదరాబాదు, వరంగల్లు, మంగళగిరి, గుంటూరు, విజయవాడ, అనంతపురం,



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 19

ఏలూరు, బెంగుళూరు, తదితర ప్రాంత సభ్యులు దాదాపు 40 మంది మరియు మాస్టర్ ఎం.ఎన్. గారి కుటుంబ సభ్యులు 20 మంది వరకు హాజరు అయినారు. యోగమిత్రులకు ఫలహార, భోజన వసతి ఎం.ఎన్.గారి కుటుంబ సభ్యులచే ఏర్పాటు చేయడం జరిగినది.

## హైదరాబాదు

ది. 13-4-2009 తేది (సోమవారం) సత్య యోగాశ్రమం హైదరాబాదు నందు సృష్టి బ్రహ్మము అయిన మాస్టరు చందు (101వ) జన్మదిన ప్రార్థనలు మరియు ఆశ్రమ వార్షిక 7వ ప్రార్థనా సమావేశములు శ్రీ దామరాజు హన్మంతరావు గారు ప్రార్థనలు నిర్వహించగా అత్యంత శక్తిదాయకమైన ప్రాణశక్తి ప్రవాహ తరంగములలో సాధకులు సంతృప్తి చెందుట జరిగినది. ఉదయం 6-00 గం॥లకు జనరల్ ప్రేయర్‌తో ప్రారంభమై 9 గం॥ మాస్టరు చందు జన్మరహస్య విరముల ప్రసంగము శ్రీ డి.వి.ఎం.గారితో జరిగినది. 12 గం॥లకు మెరిడియన్ అనంతరం భోజన విరామము, తిరిగి 4-00 గం॥ల నుండి ప్రసంగ కార్యక్రమము మరియు మాస్టరు సి.వి.వి. గారు, మరియు ఎం.ఎన్.గారి కీర్తనలు శ్రీ శేషారావు గారు (గుంటూరు సాధకులు) గానము చేయగా సభ్యులందరు ఆనందించినారు. సా॥ 6 గం॥ జనరల్ ప్రేయర్ అనంతరం హీలింగ్ ప్రేయర్స్, 8 గం॥ శాంతి ప్రార్థనతో సమావేశములు ముగిసినవి. సాధక మిత్రుల సత్యయోగాశ్రమ నిర్వాహకులు, భోజన, వసతి

సౌకర్యములు ఏర్పాటు చేసిరి. ఈ ప్రార్థనలకు హైదరాబాదులోని యోగమిత్రులు మరియు వారితో పాల్గొనిన, అనంతపురం, ఏలూరు, వరంగల్లు, గుంటూరు, యోగమిత్రులు ఎంతో సంతృప్తిని పొందినట్లు, ప్రార్థన చక్కగా జరిగినట్లు తెల్పినారు.

టి.ఎస్.శాస్త్రి

సత్యయోగాశ్రమము, హైదరాబాద్ - 68.

## ఖమ్మం

మాస్టర్ సి.వి.వి. యోగ ఫ్రెండ్స్, ఖమ్మం జిల్లా శాఖ వారు ది.13-4-2009న చందూ జన్మదిన యోగ సమావేశము శ్రీ సి.సత్యనారాయణ, మామిళ్ళగూడెం, ఖమ్మం వారి స్వగృహ మందు నిర్వహించడమైనది. ఉదయం 6 గం॥లకు జనరల్ ప్రార్థనతో ప్రారంభించి ప్రిలిమినరీ కోర్సెస్ చేసుకొని సా॥ 6 గం॥ జనరల్ ప్రార్థనతో ముగించుకొన్నారు. సాధకులందరికి కాఫీ, అల్పాహారము, భోజనము సదుపాయములు అన్నీ సాధకులందరికీ సమకూర్చాము.

ఇట్లు

మాస్టర్ గారి సేవలో...

మాస్టర్ సి.వి.వి. యోగఫ్రెండ్సు, ఖమ్మం జిల్లా శాఖ.

## కాన్ఫరెన్స్ రిపోర్ట్

యోగస్కూలు పిడుగురాళ్ళలో మార్చి 21వ తేదీన ఈక్వినాక్స్ యోగ కాన్ఫరెన్స్ జరిగింది. షుమారు 40 మంది యోగ



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 20

సాధకులు ఆ రోజు జరిగిన ప్రార్థనలలో పాలుపంచుకున్నారు ఈ సందర్భము, ముఖ్యముగా 'భూమి'కి సంబంధించినది. కావున ఆ రోజు ఎక్కువ భాగము 'భూమి'లోని లోపములు సవరింపబడి, సరియైన స్థితిని పొందుట కొరకై తగు ప్రార్థనలు, కోర్సులు చేయటం జరిగింది. ఉదయం జనరల్ ప్రేయర్ అనంతరము, గం॥ 8-30 నుండి 10-00 గం॥ల వరకు, మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్స్ కోర్సు కొనసాగింపబడినది. మధ్యాహ్నము 12 గం॥ ఈక్వినాక్స్ ప్రేయర్ చేయబడెను.

## ఈక్వినాక్స్ ప్రేయర్

"కమ్యూనికేట్ కాలమ్ ఆఫ్ సాల్ట్ సన్ పిరియడ్ సరౌండింగ్ సన్స్ మార్కింగ్ సార్ట ఆఫ్ నాలెడ్జి సాల్వ్డ్ వర్బ్ ఫిక్స్ బిగినింగ్ అండ్ బిడ్డింగ్ వేవ్స్.

సాయంత్రము 4 గం॥ల నుండి 5-00 గం॥ వరకు 'ఎర్త్ మోల్డింగ్ ప్రిన్సిపుల్స్' కోర్స్ మరియు కోర్స్ ఎర్త్ స్టెబిలిటి కొరకు ఈ క్రింది ప్రార్థనలు సాధకులు చేసిరి.

1) ఆరి 'కె' కోర్సులో 134వ ప్రేయర్ "కీ టు హయ్యర్ డైరెక్ట్ లింక్ ఫ్రేమ్ గుడ్."

2) Auri L course లో 12వ ప్రేయర్

"దెన్ సెగ్మెంట్ టు పోస్ట్ అప్ టు ద మహాపరనిర్వాణిక్ లాటి ట్యూడ్ ఫిఫ్టీన్ థౌజండ్ ఆర్టికిల్ ఇన్ ఒన్ మినిట్ ప్రోగ్రామ్ ఇన్ ఫిజికల్ సిస్టమ్ హయ్యర్ స్టోర్డ్ అప్ లార్జ్ బిల్డింగ్ అప్ సోర్స్."

3) 'ఆరి'యన్ – కోర్స్ – 8వ ప్రేయర్ : మహా పరనిర్వాణిక్ సీన్ డ్రౌన్డ్ స్పార్క్ ఫెయిత్ లీకన్‌సెప్షన్ హయ్యర్ ఎటెన్షన్ నాలెడ్జి సీన్ స్పిరిట్ స్పార్క్."

సాయంత్రం 7-00 గం॥ల నుండి 8-00 గం॥ల వరకు "సెవెన్ ఎడ్జస్ట్‌మెంట్స్ అండ్ థర్టీన్ ప్లానెటరి ఫోర్సెస్" ఇంకా మరికొన్ని స్పెషల్ ప్రేయర్స్, ఆరోగ్య ప్రార్థనలు సాధకులు ప్రాక్టీస్ చేసిరి.

శాంతి ప్రార్థనతో కాన్ఫరెన్స్ ముగిసెను.

సెక్రటరీ

యోగమిత్ర సంఘము,

పిడుగురాళ్ల.

## యోగ స్కూలు - గుంటూరు

సెంటర్ వారు మార్చి 21వ తేదీన ఈక్వినాక్స్ జరిపినారు. 90 మంది సాధకులతో ఉదయం ఒలిడియర్ 3-50, సాయంత్రం ఒలిడియర్ 9-50 నేమ్స్ మరియు ఎర్త్ మౌల్డింగ్ ప్రిన్సిపుల్స్, ఉదయం, సాయంత్రం 6 గం॥ల ప్రార్థనలు, మధ్యాహ్నం మెరిడియన్ ప్రార్థనలు అందరూ పాల్గొని జయప్రదంగా నిర్వహించినారు. ఉదయం - సాయంత్రం టిఫిన్స్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

ఇట్లు

మాస్టరు గారి సేవలో

ఎం.ఎస్.రామమోహనరావు



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 21

## 2009వ సంవత్సరపు సాధారణ సభ్యులు

(Contd. from 2-09)

1) Sri M. Rama Murthy, Guntur
2) Sri Ch. Nagalingachary, Guntur
3) Sri L. Rama Rao, Vijayawada
4) Sri K.J. Narasimhaiah, Lingala
5) Sri B.N. Satyanarayana, Vijayawada
6) Sri A. Hanumantha Rao, Rajahmundry
7) Sri Sivanageswara Rao, Guntur
8) Sri Ramesh Kumar, Guntur
9) Sri Y.N.S. Choudari, Nagarjuna Sagar

## ఆహ్వానము

ప్రియమైన యోగమిత్రులారా!

విజయవాడలో సింగ్‌నగర్ ఫ్లైఓవర్ దగ్గర ఇందిరానాయక్ నగర్‌లో నిర్మితమైన మాస్టర్ సి.వి.వి. భృక్తరహిత తారక రాజయోగ ట్రస్ట్ నూతన భవన ప్రారంభోత్సవము ది. 16-5-2009న రాత్రి గం॥ 4-53 ని॥లకు (తెల్లవారితే 17-5-2009 ఆదివారం) సమయమునకు జరుగును.

తామెల్లరూ విచ్చేసి ఆ సమయమందు జరుగు ప్రత్యేక సాధనలో పాల్గొని మాస్టరుగారి కృపకు పాత్రులగుదురుగాక.

యోగా సెంటర్ అభివృద్ధికి తోడ్పడగలరు.

ఇట్లు

సదా మాస్టరుగారి సేవలో...

మాస్టరు సి.వి.వి. భృక్తరహిత తారక రాజయోగ ట్రస్ట్

విజయవాడ.

బస్ రూటు :

సిటి బస్టాండ్ 4వ ఫ్లాట్‌ఫారమ్

నూజివీడు వెళ్ళే అన్ని పాసింజర్ బస్సులు

16M, 16G, 49M, 49, 49P, 112A, 112B, 208, 998

రైల్వే మరియు బస్టాండ్ నుండి ఆటో ఛార్జి రూ.30/-

రైల్వేస్టేషన్ నుండి 157, 257 సింగ్‌నగర్ ఫ్లైఓవర్ క్రింద, పెట్రోల్ బంక్ దగ్గర దిగవలెను.

ఆహ్వానము

యోగ మిత్రులారా,

ఆదిపరబ్రహ్మమైన మాస్టర్ గారు, లోక కళ్యాణము కొరకు, సర్వమానవులను ఉద్ధరించుటకు 1910, మే 29న భృక్తరహిత తారక రాజయోగమును ప్రారంభించిన విషయము మనందరికి తెలిసినదే. యోగము ప్రారంభమైన తరువాత 10 లేక 12 సం॥లలో యోగసిద్ధి జరుగగలదని ఆశించినప్పటికి కారణాంతరముల వలన అట్లు జరుగలేదు. మాస్టర్‌గారు శరీరము చాలించిన తరువాత, ఆ బాధ్యతను వహించిన శిష్య ప్రశిష్యులు మాస్టర్ గైడెన్స్ ప్రకారము, అనేక యోగ కేంద్రములలో యోగసాధన కొనసాగించుచున్నారు. మాస్టరుగారు స్వనిర్మితమైన దివ్య శరీరముతో ఆల్‌బిట్ నుండి భూమిపై యోగ కార్యక్రమమును నడుపుచున్నారు. 'ఒలిడియర్ రెగ్యులేషన్స్' 9వ ప్రేయరులో, "సెంటి, సెవెన్టిఫైవ్" అని రెండు



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 22

పదములున్నవి. మన యోగము పూర్తియగు నాటికి భూమిలోను, మానవులలోను, ఒలిడియర్ ప్రిన్సిపుల్స్ పూర్తిగా వర్కవుట్ అయి, ఆక్సిడియర్ స్థితి కలుగాలి 'సెంటి' అనగా నూరు, అనగా యోగము ప్రారంభమైన దాది 'నూరు' సంవత్సరములకు మన యోగము తప్పక సిద్ధించగలదని మనము ఆశించవచ్చును. అలా జరగాలని మనమంతా దృఢముగా సంకల్పిద్దాము. తదనుగుణంగా ప్రార్థనలు చేద్దాము. 2009, మే మాసాంతమునకు, యోగము మొదలయి 99 సం॥లు పూర్తియై నూరవ సంవత్సరము (శతాబ్ది) ప్రారంభమగును. ఈ శతాబ్ది ప్రారంభములో జరుగు యోగ ప్రార్థనా సమావేశములకు, రాబోవు సంవత్సరము 2010 మేలో జరుగు (అప్పటికి నూరు సంవత్సరములు పూర్తి యగును) యోగ ప్రార్థనా సమావేశములకు అత్యంత ప్రాధాన్యత కలదు. ఈ సందర్భమున పిడుగురాళ్ల యోగ స్కూలులో 2009 మే కాన్ఫరెన్సును ఘనముగా నిర్వహించవలెనని, పిడుగురాళ్ల యోగ మిత్రమండలి సంకల్పించినది. మే 29, 30, 31 తేదీలలో విశేషమైన కోర్సులు, ప్రార్థనలు జరుగును. ప్రత్యేక కార్యక్రమములు నిర్వహించబడును. యోగ సాధకులందరిని ఈ ప్రార్థనా సమావేశములకు ఇందు మూలముగా ఆహ్వానించుచున్నాము.

ఇట్లు

సత్యయోగ సాధక మండలి

యోగ స్కూలు, పిడుగురాళ్ల.

# ఆహ్వానము

## మాస్టరు సి.వి.వి. గారి నూతన యోగ 100వ ఆవిర్భావ దినోత్సవములు

## (100వ మేకాల్ డె కాంగ్రిగేషన్)

మానవులను బ్రహ్మసమానులను చేయుటకు సత్యలోకము నుండి భూమండలానికి దిగివచ్చిన ఆదిబ్రహ్మాంశము మాస్టరు సి.వి.వి.గారు కుంభకోణ మహా నగరములో 1910 మే నెల 29వ తేదీ రాత్రి 8-30 గం॥ జరిపిన మొదటి సమావేశములో సర్వమానవాళికి భృక్తరహిత తారక రాజయోగమను "నూతన యోగము" నందించిన శుభదినమే "మేకాల్ డే". 2009 మేలో జరుగు సమావేశములు నూరవ సమావేశములైనందున 2009 మే 29 నుండి 2010 మే 29వ తేదీవరకు గల కాలమును మాస్టరు సి.వి.వి. నూతన యోగ ఆవిర్భావ సంవత్సరముగా పరిగణించి ప్రతి నెల 29వ తేదీ ఒక పట్టణములో యోగ పరిచయ సమావేశములు ఏర్పాటు చేయ సంకల్పించినాము. ఈ బృహత్తర కార్యక్రమములో మొదటి కార్యక్రమముగా మాస్టరు సి.వి.వి. యోగ క్షేత్రము (వరంగల్లు) నందు 2009 మే 28వ తేదీ, 29, 30 తేదీలు (గురు, శుక్ర, శనివారములు) వరుసగా మూడు దినములు క్షేత్ర వ్యవస్థాపకులైన శ్రీ దామరాజు వెంకట హనుమంతరావు 1980 నుండి అవిచ్ఛిన్నముగా ప్రతి



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 23

సంవత్సరము మాస్టరు సి.వి.వి. యోగక్షేత్రము (ఎం.ఎన్ బ్రాంచి) వరంగల్లు నందు జరుగుచున్న మేకాల్ సమావేశముల పరంపరలో ఇది 30వ సమావేశము. ఇట్టి ప్రాధాన్యత కల్గిన ఈ సమావేశములలో ఈ నూరు సంవత్సరముల నూతన యోగ పనితనపు పరిధి (యోగ వర్కింగ్)లో మానవుని ప్రజ్ఞపైన, ప్రకృతిలో లభిస్తున్న మార్పులు, పూర్ణప్రాణధార నందగా నరరూపాంతర్భాగ పునర్నిర్మాణము (మాన్ మౌల్డింగ్) మొదలగు విషయాలపై చర్చించబడును. ఆశక్తిగల యోగ సాధకులు, ఆధ్యాత్మిక జిజ్ఞాసకులు ఎవ్వరైననూ ఇందు పాల్గొని వారివారి అభిప్రాయాలు తెలియజేయవచ్చును. స్వయముగా రాలేనివారు తమతమ అభిప్రాయములు పరిశీలనలు వ్రాసి మాకు పంపవలసినదిగా కోరుచున్నాము. ఇట్టివి సమావేశ గోష్ఠిలో చదివి విజయవాడ నుండి వచ్చు 'సమాచార పత్రిక'లో ప్రచురింపజేయు ఏర్పాటు చేయగలము.

ప్రతిరోజు సామూహిక ప్రార్థనలు, యోగగోష్టులు, సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయబడినవి.

28-05-2009 గురువారం ఉదయం 10-00 గం॥లకు డాక్టరు కె.విశ్వనాథం (హనుమకొండ) (ప్రముఖ వైద్యులు, చిత్రకారులు) వారు జ్యోతి ప్రజ్వలన గావించి నూతన యోగ నూరవ ఆవిర్భావ వార్షిక సమావేశములు ప్రారంభించెదరు.

డాక్టరు (శ్రీమాన్) కోవెల సుప్రసన్నాచార్యులు గారు (కాకతీయ విశ్వవిద్యాలయపు తెలుగు విభాగ పూర్వాధిపతులు) మే 28, 29 తేదీలలో పాల్గొని "యోగములు", "మాస్టరుగారు" అన్న అంశములపై ఉపన్యసించెదరు.

ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి గారు
(కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్)
మే 29వ తేదీ పాల్గొని ఉపన్యసించెదరు.

శ్రీ ఎం.వి.ఎస్.ప్రసాద్ గారు, అడ్వకేటు
(చైర్మన్ : యునైటెడ్ సోషల్ కల్చరల్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఇండియా, కస్టమ్స్ & ఎక్సయిజ్ కమిషనర్, న్యూఢిల్లీ.
మే 30వ తేదీ పాల్గొని ప్రసంగించెదరు.

**శ్రీ డాక్టరు పి.వి.సుబ్బారావు గారు**
**(జగద్గురు పీఠం, హైదరాబాదు)**
**మే 30వ తేదీ పాల్గొని ప్రసంగించెదరు**

ఈ మూడు రోజుల కార్యక్రమములు ప్రతిరోజు సుప్రభాతం – హారతితో ప్రారంభమగును. ప్రతి ఉదయం సాయంత్రం జనరల్ ప్రార్థనలు, ప్రతి మధ్యాహ్నం మెరిడియన్ ప్రేయర్. ఆయా సమయాలలో ప్రత్యేక ప్రార్థనలు, కోర్సులు మొదలైన యోగగోష్టులు, సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయబడినవి. మరెందరో ప్రముఖులు పాల్గొనెదరు.



C.V.V. (May'09).p65 Shreesai Graphics Finals 24

విజ్ఞులు, సహృదయులైన మాస్టరు యోగసాధకులు ఆధ్యాత్మిక జిజ్ఞాసకులు, యోగాభిలాషులు, ఈ మూడు రోజులు అన్ని కార్యక్రమములలో పాల్గొని మాస్టరు నూతన యోగ నూరు వత్సరముల ప్రారంభ వేడుకలను దిగ్విజయం చేయుచూ మాస్టరు గారి కరుణకు పాత్రులు కాగలరని, దివ్య మానవ ఆవిర్భావానికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాము.

మాస్టరు గారి సేవలో
డి.వి.హనుమంతరావు మరియు
మాస్టరు సి.వి.వి. యోగక్షేత్ర మిత్ర బృందము
శివనగర్, వరంగల్లు
ఫోన్ : 0870–2426671
సెల్ : 9440562268